క్లుప్తంగా

కడియం శ్రీహరి గెలవాలని పూజలు



రఘునాథపల్లి: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజారిటీతో గెలుపొందాలని మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మేడారంలోని సమ్మక్క–సారలమ్మలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఓట్ల లెక్కింపులో ప్రతీ బూతులో కడియంకే మెజారిటీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

నేడు ర్యాలీలు నిషేధం



జఫర్‌గఢ్: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఆదివారం ర్యాలీలు, డీజేలు, ట పాసులు కాల్చడం వంటివి పూర్తిగా ని షేధం అని స్థానిక ఎస్సై మహేందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నేడు ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఎలాంటి సంబురాలు చేసుకున్న 24 గంటల తర్వాత అ నుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎవరు అతిక్రమించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బియ్యం అందజేత



పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన కమ్మగాని సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను ఇచ్చారు. అందజేసిన వారిలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి జీడి హరీష్‌లు బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధితులకు సహకారం అందించేందుకు సహకరించిన గంగు ఫణీంద్రశర్మకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మగాని సతీష్ పాల్గొన్నారు.

'డబ్బులతో గెలవలేరు'



జనగామ: జనగామ నియోజకవర్గంలో అధికార బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు డబ్బులను నమ్ముకుని బరిలో నిలిచాయని బీజేపీ అ భ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు సైతం పోలింగ్ రోజు అధికార పా ర్టీకి వత్తాసు పలికారన్నారు. జనగామ ప్రజ లకు అన్నీ తెలుసని, డబ్బులకు మోసపోయే వారు కాదన్నారు.సమావేశంలో నాయకులు ఉడుగుల రమేశ్, సౌడ రమేశ్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ సుఖ ప్రసవం



దేవరుప్పుల : మండలంలోని ధర్మగడ్డతండా పరిధి దోనెబండ తండాకు చెందిన లాకావత్ వెన్నెలకు పురిటినొప్పులు రావడంతో అంబులెన్స్‌లో ప్రసవం కోసం చంపక్‌హిల్స్ ఎంసీహెచ్‌కు తరలించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా 108 సిబ్బంది మెరుగైన చికిత్సలు చేయడంతో మార్గమధ్యలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. సుఖ ప్రసవం కోసం పాటుపడిన ఈఎంటి మల్లేష్, పైలెట్ నజీర్ పాషాలను తండావాసులు అభినందించారు.

రక్తదానం.. సామాజిక బాధ్యత

మామునూరు: రక్తదానం.. ప్రాణదానంతో సమానమని, అది సామాజిక బాధ్యత అని, రక్తదానం చేసేందుకు యువత, విద్యార్థులు ముందుకు రావాలని వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ కమల్‌యాదవ్ సూచించారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట కళాశాల ప్రాంగణంలో ఫార్మసీ అధ్యాపకుల ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం శిబిరం నిర్వహించారు.

ఘన్‌పూర్‌లో ఆగని ఎక్స్‌ప్రెస్ బస్సులు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- బస్టాండ్ వద్ద రోడ్డు దాటలేని పరిస్థితి



ఘన్‌పూర్ బస్టాండ్

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్‌లో ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధానంగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మించిన డివైడర్లతో స్థానిక బస్టాండ్ వద్ద హైదరాబాద్ నుంచి హన్మకొండ వెళ్లే వాహనాలు బస్టాండ్‌లోకి వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దాంతో హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపునకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు ఘన్‌పూర్ బస్టాండ్‌లోకి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. స్థానిక బస్టాండ్ వద్ద వెహికిల్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించడమో, లేదా హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్లే ఏ బస్సులైనా స్థానిక బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రోడ్డు దాటడం ప్రమాదకరం

స్థానిక బస్టాండ్ వద్ద డివైడర్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు రోడ్డు దాటేందుకు కష్టాలు తప్పడం లేదు. హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసుల కోసం రోడ్డు దాటేందుకు ప్రతీ రోజూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో నిత్యం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నేషనల్ హైవే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బస్సుల కోసం రోడ్డు దాటుతున్న ప్రయాణికులు

నారుకు రక్షణగా వలలు



బచ్చన్నపేటలో నారుమడి చుట్టూ ఏర్పాటు చేసిన చేపల వల

బచ్చన్నపేట : ప్రస్తుత యాసంగి వరి నాట్లకు అన్నదాతలు తమ విస్తీర్ణానికి తగ్గట్టు నారు పోస్తున్నారు. నారు పోసిన మడులపై కోతుల గుంపులు ఎగబడి మరీ మొలకెత్తిన గింజలను తినేస్తున్నాయి. ఉదయం వేళ నారు వద్ద కాపలా ఉన్నా రాత్రి అడవి పందులు వచ్చి నారుమడిని తొక్కి నాశనం చేస్తున్నాయి. అలాగే నెమళ్లు కూడా వచ్చి ఆ గింజలను తింటున్నాయి. రైతు అనుకున్న టార్గెట్ ప్రకారమే నారును పోస్తుండడంతో పలు రకాల జంతువుల బెడదతో తక్కువ ఎకరాలకు ఆ నారు వస్తుందని, ఇక చేసేదేమీ లేక నారుమడి చుట్టూ కర్రలను పాతి చుట్టూ వలను కడుతున్నారు. రైతులకు నారు పోసిన నాటి నుంచి కాపలా కష్టాలు మొదలై కోతకు వచ్చి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి ఆ పంటలను విక్రయించే వరకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో కోతుల బెడదను నివారించాలని మండల రైతులు కోరుతున్నారు.

దొరికిన పర్సు అప్పగింత



బాధితురాలికి పర్సు అప్పగించిన పరశురాములు

దేవరుప్పుల : రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఏదైనా విలువైన వస్తువు దొరికితే చటుక్కున దాచేసుకుంటున్నటీ రోజుల్లో ఓ బాధితురాలి పర్సు దొరికితే తిరిగి అప్పగించిన ఓ వ్యక్తి మానవత్వం చాటుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. శనివారం మండల కేంద్రంలో కొనసాగే సంతకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన చిరువ్యాపారి అయిన మహిళ పండ్లు అమ్మడానికి వచ్చి చౌరస్తాలో రూ.5 వేలు ఉన్న పర్సు పోగొట్టుకుంది. ఈ క్రమంలోనే అక్కడి వచ్చిన స్థానిక వార్డు సభ్యుడు చింత పరశురాములుకు ఓ పర్సు దొరికింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ కనిపించకపోవడంతో కొంతసేపు అదే ఏరియాలో వేచిచూశాడు. ఇంతలో బాధిత మహిళ రోధిస్తూ పర్సు పోయిందని ఆరా తీస్తుండగా పరశురాములు ఆమెకు పర్సు అందజేయడంతో పలువురు అభినందించారు.

కడియం పరామర్శ



రఘునాథపల్లి: మండలంలోని జీబీతండ సర్పంచ్ బానోతు వెంకట్‌నాయక్ భార్య లక్ష్మి గుండె పోటుతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సర్పంచ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీజేపీ నాయకుల ఫిర్యాదు

స్టేషన్‌ఘన్‌పూర్: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కోసం ప్రచారం చేసిన తమను పట్టించుకోలేదని, కనీసం పార్టీ ఆఫీస్ అద్దెలు, కార్ల కిరాయిలు సైతం ఇవ్వలేదని బీజేపీ మండల అధ్యక్షుడు గట్టు కృష్ణతో పాటు వివిధ వివిధ మండలాల నాయకులు ఘన్‌పూర్ ఏసీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డిపై శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల ప్రచారంలో తమను వాడుకున్నారని, కనీసం కార్ల కిరాయిలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. విషయమై జిల్లా పార్టీ ఆఫీస్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వైస్ చైర్మన్‌పై రైతుల ఫిర్యాదు



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన రైతులు

రఘునాథపల్లి: ధాన్యం కొనుగోలు విషయంలో తమను మోసం చేసిన కంచనపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మాపై శనివారం రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో కుసుంబాయితండా, వేపలగడ్డతండ రైతులు మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మకాలు చేస్తున్నాం. దీని నిర్వాహకుడైన వైస్ చైర్మన్ ధర్మా అప్పటి నుంచి ఇప్పటి వరకు తూకంలో మోసాలకు పాల్పడుతూ వచ్చిన లాభాన్ని అతని భార్య పేర బ్యాంకులో జమ చేస్తున్నాడని అన్నారు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

పీఏసీఎస్ వైస్ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మకాలకు తీసుకొచ్చిన రైతులను నష్ట పరుస్తున్న కంచనపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మాను వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ పీఏసీఎస్ పరి ధిలోని కుసుంబాయితండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న వైస్ చైర్మన్ ధర్మాపై కేసు నమోదు చేయాలని అన్నారు. ప్ర తి సారీ రైతులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఇతనికి ఎమ్మెల్యే, చైర్మన్ వాటాలు తీసుకుంటూ రైతులను అన్యాయం చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో కొంరెల్లి,ఎంపీటీసీ కృష్ణ, పేర్ని రవి, శ్రావణ్, సుందర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందిస్తున్న సర్పంచ్ పరుశరాములుగౌడ్

బచ్చన్నపేట : మండలంలోని బండనాగారంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలను అందించినట్లు సర్పంచ్ శివరాత్రి కవిత తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం మర్మాముల గ్రామ సర్పంచ్ సుందరగిరి పరుశరాములుగౌడ్ రూ.10,116లు అలాగే అదే గ్రామానికి చెందిన కూరెళ్ల భిక్షపతి రూ.16 వేల విలువైన బంగారు వస్తువులను విరాళంగా అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి ఆంజనేయులు, శివరాత్రి రాజనర్సు, ఎర్రోజు శ్రీనివాస్‌చారి, సవాదు మల్లారెడ్డి, గౌరారం కనుకయ్య, పలువురు పాల్గొన్నారు.

'ఎర్రబెల్లి' గెలుపొందాలని యాదాద్రిలో పూజలు

రాయపర్తి : బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపొందాలని కోరుతూ యాదాద్రిలో పూజలు చేసినట్లు మండల వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఓటమెరుగని నాయకుడిగా పేరున్న దయాకర్‌రావు మళ్లీ గెలుపొంది పాలకుర్తిని మరింత అభివృద్ధి చేయాలని యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న దయాకర్‌రావు మరోసారి గెలిచి నూతనంగా ఏర్పడే ప్రభుత్వంలో మళ్లీ మంత్రిగా రావాలని కోరుకున్నానని చెప్పారు.

రైతులకు 'మిచాంగ్' గుబులు

- పూర్తికాని వరి కోతలు
- కల్లాల్లో ధాన్యంతో అన్నదాత ఆగమాగం




ఎల్లూర్‌రంగంపేట చెరువు కింద ఇంకా కోయని వరి పంటలు

సంగెం : పచ్చని మగాణిలో సిరులు కురిసింది.. అన్నదాతల ఆశల పంట పండింది.. ఆరుగాలం కష్టపడి పండించిన వరిచేలు కోతకు వచ్చాయి.. కానీ, పండించిన ధాన్యం చేతికి వచ్చేదేలా? అని అన్నదాతలకు ఆందోళన మొదలైంది. మిచాంగ్ తీవ్ర తుపాన్ ప్రభావం కారణంగా మబ్బులు పట్టడంతో రైతులకు మరింత గుబులు పట్టుకుంది. వరంగల్ జిల్లా సంగెం మండలంలో వరి కోతలు కొనసాగుతున్నాయి. వాన మబ్బులను చూసి రైతులు వరి ధాన్యం కల్లాల్లో తడవకుండా రాసులు పోసుకుంటున్నారు. సంగెం, కుంటపల్లి, ఎల్గూర్ రంగంపేట, కాపులకనిపర్తి, వెంకటాపూర్, కాట్రపల్లి, ఆశాలపల్లి, మొండ్రాయి, నల్లబెల్లి, పల్లారుగూడ తదితర చెరువుల కింద సాగు చేసిన వరి కోతకు వచ్చింది. అలాగే కోసిన ధాన్యాన్ని ఎలా కాపాడుకోవాలోనని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరి ధాన్యం ఆరబెట్టడానికి అనువైన స్థలం లేక, మంచు, వాన నుంచి కాపాడుకోవడానికి సరిపోను టార్పాలిన్లు షీట్లు లేక ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ తీవ్రత ఎక్కువై అకాల వర్షం కురిస్తే అన్నదాతలకు భారీ నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళనతో ఆకాశం వైపు దీనంగా చూస్తు రోదిస్తున్నారు.

నేటి నుంచి దివ్యాంగుల వారోత్సవాలు

హన్మకొండ కల్చరల్: అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఆదివారం నుంచి 8వ తేదీ వరకు వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం, 4న దివ్యాంగులకు మెడికల్ క్యాంప్, 5న ఆటల పోటీలు, 6న పౌష్టికాహార దినోత్సవం, 7న అవగాహన సదస్సు, 8న ముగింపు కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు వివరించారు.

ముమ్మరంగా వరి కోతలు



ఖానాపురం : పాకాల ఆయకట్టు పరిధిలో రైతులు వరి కోతలను ముమ్మరం చేశారు. ఆయకట్టు పరిధిలో 29,500 వేల ఎకరాల్లో వరి సాగుచేశారు. రైతులు సన్న రకాలను అధికంగా సాగు చేయడంతో ప్రైవేటు వ్యాపారులు సన్న ధాన్యాన్ని జోరుగా కొనుగోలు చేస్తున్నారు. ప్రారంభ దశలో సన్న ధాన్యాన్ని అధికంగా కొనుగోలు చేయగా ప్రస్తుతం ఆరబెట్టిన తర్వాత ధాన్యాన్ని మద్దతు ధరకంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారు. జై శ్రీరాం వంటి రకాలను రూ.3వేల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు, మిల్లర్లు సన్న రకాలను అధికంగా కొనుగోలు చేస్తుండడంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు విక్రయించుకోవడానికి ముందుకు రావడం లేదు. కేవలం దొడ్డు రకాలను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.

రేపటి నుంచి 'అజర'లో ఉచిత వైద్యసేవలు



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ శివసుబ్రహ్మణ్యం

ఎంజీఎం: ములుగురోడ్డులోని అజర ఆస్పత్రి నాలుగవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హాస్పిటల్‌లో ఉచిత వైద్యసేవలు అందించనున్నట్లు ఆస్పత్రి ఎండీ డాక్టర్ బీ.శివసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆస్పత్రిలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4నుంచి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు ఉచిత కన్సల్టేషన్, రక్త, మూత్ర, గుండె పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు, డైటీషన్ కన్సల్టేషన్, పాప్‌స్మీర్ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు వివరించారు. పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే, ఆస్పత్రిలో ఉన్న రోగులకు పలు రకాల శస్త్రచికిత్సలపై ప్రత్యేక తగ్గింపు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత వైద్య సేవల అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అబ్బారెడ్డి మృతికి పల్లా నివాళి



ప్రేమలతా రెడ్డిని ఓదార్చుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్ : మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి భర్త అబ్బారెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. కాగా అబ్బయ్య మృతదేహానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాళులర్పించి ప్రేమలతా రెడ్డిని ఓదార్చారు. కాగా వారి స్వగ్రామమైన చీటకోడూర్‌లో ఆదివారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. జనగామలోని వ్యాపారస్తులు, పార్టీల నాయకులు పూల మాలవేసి నివాళులర్పించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



పరకాల : మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు పరకాల నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని స్వర్ణ గార్డెన్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నవంబర్ 30న జరిగిన పోలింగ్‌లో ప్రజల నాడిని పరిశీలిస్తే బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఊహించని వ్యతిరేకత కనిపించిందన్నారు. ఎంతో కాలంగా బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు ఎదురుచూశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వలబోజు రవీందర్‌చారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా శనివారం సీపీఐ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో సీపీఐ నాయకులు శ్రీనివాస్, ఇస్లావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మండలంలో 88.32 శాతం పోలింగ్

లింగాలఘణపురం : మండలంలో నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 88.32 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం ఓటర్లు 32,021ఉండగా అందులో 28,282 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 14,214, మహిళలు 14, 068 మంది ఉన్నారు. మండలంలో అటు బీఆర్‌ఎస్, ఇటు కాంగ్రెస్ ఎవరికి వారుగా ఆధిక్యం వస్తుందనే ధీమాతో ఉన్నారు.

అయ్యప్పస్వామికి విభూదితో అభిషేకం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని హరిహర పుత్రుడు అయ్యప్పస్వామికి గురుస్వాముల శరణుఘోషల మధ్య శనివారం విభూదితో అభిషేకం నిర్వహించారు. అయినవోలు సాయికృష్ణ వర్మ, ఉడుతల శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి మహార్చన జరిపించి ప్రత్యేకంగా అలంకరించారు. మాలధారులతో సహస్ర నామ పారాయణం, గణపతి సహస్రనామ పారాయణం, సుబ్రహ్మణ్య అష్టోత్తరం, హారతి, మంత్రపుష్పం పూజలను కనుల పండువగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో అయ్యప్ప గురుస్వాములు బుర్ర జనార్దన్ గౌడ్, పిల్లల కుమారస్వామి, సాంబయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక పరమైన తేడాను సరిచేయాలి

ధర్మసాగర్: నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన అధికారులకు ఆర్థిక పరమైన తేడాలు వచ్చాయని, వాటిని సరి చేయాలని టీబీఈఎస్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజన్న శనివారం ప్రకటనలో కోరారు. ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు ఇచ్చే రెమ్యూనరేషన్ తక్కువ అయినప్పటికీ అందులో తేడాలు ఉండడం శోచనీయమని ఆయన తెలిపారు.

పంచముఖాంజనేయుడికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: కార్తీక మాసోత్సవం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలోని పంచముఖాంజనేయ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వరచార్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పండుగ వీరమ్మ, మారపాక రాజు కుటుంబాలను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వారి మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపం తెలి పారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట వార్డు సభ్యులు, గ్రామపెద్దలు ఉన్నారు.